క్లుప్తంగా

విద్యుదాఘాతంతో గేదె మృతి

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు గ్రామంలో విద్యుదాఘాతంతో గేదె మృతిచెందింది. గ్రామానికి చెందిన పొగాకు వెంకటేశం అనే రైతుకు చెందిన గేదె మేత మేస్తూ వెంకటాపురం ఫీడర్‌లో తెగి పడిన ఎల్‌టీ విద్యుత్ తీగను తగలడంతో విద్యుదాఘాతానికి గురై చనిపోయింది. గేదె విలువ రూ.60 వేల వరకు ఉంటుందని, తనకు నష్టపరిహారం అందించాలని బాధిత రైతు విద్యుత్ అధికారులను కోరారు.

పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలి

దేవరకొండ : నూతనంగా నిర్మించిన భారత పార్లమెంట్ భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరు పెట్టాలని ఆలిండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి లక్ష్మయ్య, సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్నలు ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆహ్వానం లేకపోవడం చూస్తుంటే చాలా బాధాకరమన్నారు. మనువాదాన్ని ప్రోత్సహించే ప్రభుత్వాలను గద్దె దింపుతామని వారు పేర్కొన్నారు. రాబోయే కాలంలో దళిత ఉద్యమాలను ఉధృతం చేసి బహుజనులంతా ఏకమై ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను కాపాడుకుంటామని తెలిపారు.

బీఆర్‌ఎస్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడికి సన్మానం

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో సిరిసిల్ల బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్యను త్రిపురారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా త్రిపురారం మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బహునూతుల నరేందర్ గ్రామంలోని ఆయన నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంబటి రాము, పెద్ద దేవుల పల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుంటిబోయిన వెంకటేశ్వర్లు, బహునూతుల శ్రీనివాస్, గుండెబోయిన రామయ్య పార్టీ కార్యకర్తలు అధితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో మధుకర్‌కు డాక్టరేట్



దాక్టరేట్ అందుకుంటున్న మచ్చ మధుకర్

మిర్యాలగూడ టౌన్ : నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటి కరప్షన్, యాంటీ క్రైం బ్యూరో ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవలు అందిస్తున్నందున నేషనల్ హ్యూమన్‌రైట్స్ వారు గుర్తించి డాక్టరేట్‌ను ప్రకటించింది. ఈ డాక్టరేట్‌ను శనివారం రాత్రి ఢిల్లీలోని ఏపీ భవనంలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ చైర్మన్ మనువల్ మచ్చ మధుకర్‌కు డాక్టరేట్‌ను అందుకున్నారు. అనంతరం ఇంటర్నేషనల్ డైరెక్టర్ పామా హకీమ్, వైస్ ఛాన్సలర్ వెంకటేషన్, కేంద్ర మంత్రి రామదాస్ అత్వాలి, ఐఏఎస్ అధికారి ఎం. జగన్నాథం, మానవ హక్కుల సంఘం నేషనల్ అధ్యక్షుడు జ్యోతిశ్వర్ రెడ్డి మధుకర్ ఘన సన్మానం పొందాడు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి డాక్టరేట్‌ను అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

త్రిపురారం కాంగ్రెస్‌లో ఫ్లెక్సీల రగడ

త్రిపురారం : మండల కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ నాయకులు మధ్య ఫ్లెక్సీల రగడ ముదిరింది. ఆదివారం మాటూరు గ్రామంలో బంగారు మైసమ్మ తల్లి జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి పేరు, ఫొటో లేకుండా ప్రదర్శించారు. దీంతో ఈ కార్యక్రమానికి పార్టీ పెద్దలు వస్తుంటే మండల అధ్యక్షుడిగా ఫొటో పెట్టకపోవడం సబబు కాదని సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. పార్టీలో కొందరు నాయకులు క్రమ శిక్షణ లేకుండా ఉంటున్నారని ఈవిషయమై జానారెడ్డికి ఫిర్యాదు చేస్తామని కొందరు కార్యకర్తలు తెలిపారు. కావాలనే పార్టీలో పార్టీ వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడే వారిని అధిష్టానం గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : జూన్ 4, 5, 6 తేదీల్లో వరంగల్ జిల్లా నర్సంపేట లో నిర్వహించనున్న ఎంసీపీఐయూ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య అన్నారు. ఆదివారం మండలంలోని యాద్గార్‌పల్లిలో రాష్ట్ర ప్లీనరీ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వసుకుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి వస్కుల గోపి, జిల్లా నాయకులు కాశి, రామాంజి, జ్యోతి, లాలు, ఆమని, సుకన్య, మౌనిక, కొండల్ పాల్గొన్నారు.

తుది దశకు ధాన్యం కొనుగోళ్లు

- నెల రోజుల్లో 1.70లక్షల క్వింటాళ్లు సేకరణ
- వారం రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి



మారేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏపీఎం కళావతి

హాలియా : యాసంగి సీజన్‌లో అనుముల మండలంలో చేపట్టిన ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు చేరుకున్నాయి. అకాల వర్షాలు, తడిసిన ధాన్యం, రైస్ మిల్లర్ల కొర్రీలు తదితర సమస్యల నడుమ నెల రోజుల నుంచి ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయి. అనుముల మండలంలో ఐకేపీ ద్వారా 14 కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చేపట్టారు. ప్రస్తుతం 9గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తికావడంతో కేంద్రాలను మూసివేయగా మరో వారం రోజుల్లో మిగితా గ్రామాల్లో కొనుగోళ్లు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. అయితే ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆరపెట్టేందుకు పడరాని పాట్లు పడ్డారు. తడిసిన ధాన్యం, తాలు పేరుతో రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మిల్లర్లు నిరాకరించడంతో చివరకు క్వింటాలుకు ఐదారు కిలోలలను అదనంగా ఇవ్వాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోళ్లు మందకొడిగా సాగాయి.

లక్షా 70వేల క్వింటాళ్ల కొనుగోలు..

యాసంగిలో అనుముల మండలంలో 20 వేల ఎకరాల్లో వరిపంటను సాగు చేయగా సుమారు 2.50 లక్ష క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. అయితే అకాల వర్షాలతో కొంత మేరకు దిగుబడి తగ్గినట్లు ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తే తెలుస్తోంది. నెల రోజుల నుంచి ధాన్యం కొనుగోళ్లు సాగుతున్నప్పటికీ అనుకున్నంత వేగంగా కొనుగోళ్లు పూర్తి కావడం లేదు. ఇప్పటి వరకు 1178 మంది రైతుల ద్వారా లక్షా 70వేల క్వింటాళ్లపైగా ధాన్యం కొనుగోలు చేశారు.

మారేపల్లిలో అత్యధికంగా కొనుగోలు..

ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ఆధ్వర్యంలో మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు మారేపల్లి గ్రామంలో అత్యధికంగా 52వేల 690 బస్తాల ధాన్యం కొనుగోలు చేసి ఎగుమతి చేశారు. దీంతో ధాన్యం కొనుగోలు కేంద్రంలో మారేపల్లి గ్రామం మండలంలోనే మొదటి స్థానంలో నిలిచింది. అదే విధంగా అన్నారంలో 9వేల 445 బస్తాల ధాన్యం కొనుగోలు చేయగా ధాన్యం బస్తాలను అంతా ఎగుమతి చేశారు. పేరూర్‌లో 21వేల 995 బస్తాలు, రామడుగులో 33వేల 819 బస్తాల ధాన్యం కొనుగోలు చేసి ఎగుమతి చేశారు. కొత్రివేనిగూడెంలో 29వేల 876 బస్తాల ధాన్యం, వీర్లగడ్డతండాలో 35వేల 595 బస్తాలు, చింతగూడెంలో 36వేల 216 బస్తాలు, పులిమామిడిలో 25వేల 678 బస్తాలు, శ్రీనాధపురంలో 39వేల 984 బస్తాలు, పాలెంలో 17వేల 707 బస్తాలు, కొట్టాల లో 24వేల 432 బస్తాలు, మధారిగూడెంలో 30వేల 81బస్తాలు, కొత్తపల్లిలో 38వేల 698 బస్తాలు, చల్మారెడ్డిగూడెంలో 36 వేల 101 బస్తాల ధాన్యం కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం అంతా ఎగుమతి కావడం వల్ల ఆయా సెంటర్‌ను మూసివేశారు. ఇంకా మారేపల్లి, అన్నారం, పేరూర్, రామడుగు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. మరో వారం రోజుల్లో ఆయా సెంటర్లలో ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ పూర్తిచేసి మూసివేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టారు.

9 కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి



ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలో 14ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఇప్పటి వరకు మండలంలోని ఆయా కొనుగోలు కేంద్రాల్లో 1178 రైతుల వద్ద నుంచి సుమారు లక్షా 70వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి ఎగుమతి చేశారు. ఇప్పటి వరకు 9కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసి సెంటర్లను మూసి వేశాం. మిగిలిన ఐదు కేంద్రాల్లో వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి మూసివేస్తాం.

– కళావతి, ఏపీఎం హాలియా

పేదల వద్దకే కార్పొరేట్ వైద్యం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



గడియగౌరారంలో పల్లె దవాఖానా ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చింతపల్లి : గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల వద్దకే కార్పొరేట్ స్థాయి వైద్యం అదించడమే ప్రభుత్వ లక్ష్యమని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామంలో పల్లె దవాఖానాను ప్రారంభించగా, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చాకలిశేరిపల్లి గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. దళితుల కుటుంబాల్లో సరికొత్త కాంతులునింపడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం గడియ గౌరారంలో మిర్చి రైతులు పండించిన పంటను పరిశీలించి మాట్లాడారు. రైతులు పండించిన మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. వ్యవసాయ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, కంకణాల వెంకట్‌రెడ్డి, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మి విద్యాసాగర్‌రావు, ఆర్‌ఎస్.ప్రసాద్, పాలగోని మల్లయ్య, ఆదిరాల కృష్ణయ్య, ఉజ్జిని రఘురాంరావు, తంగెళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న కర్నాటి సురేశ్

చింతపల్లి : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చెనమోని రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్‌లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామంలో బీజేపీ మండల పార్టీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా మే 30 నుంచి జూన్ 30 వరకు మహాజన సంపర్క్ అభియాన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శివర్ల రమేశ్‌యాదవ్, బ్రహ్మాచారి, బొడ్డు మహేశ్, సుమన్‌నాయక్, క్రాంతిరెడ్డి, మధు, వెంకటేశ్ పాల్గొన్నారు.

కేసీఆర్ వల్లే నందికొండ వాసులకు ఇళ్ల రిజిస్ట్రేషన్లు

- ఎమ్మెల్యే నోముల భగత్



నివాసితులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే భగత్, నాయకులు

నాగార్జునసాగర్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు 60 ఏళ్లుగా నందికొండలోని కాలనీల నివాసితులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటి రిజిస్ట్రేషన్ చేయించడం ఆయన వల్లే సాధ్యమయిందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం జెడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, పెద్దవూర జడ్పీటీసీ అబ్బిడి కష్ణారెడ్డి, రాష్ట్ర మాజీ ఆబ్కాట్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బిన్ని, స్థానిక నాయకులు కర్ణబ్రహ్మానందరెడ్డి, మోదుకూరి రాంబాబు, తహసీల్దార్ సైదులు గౌడ్‌లతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలలో 1800 ఇళ్లలో ప్రజలు ఉంటుండగా మొదటి దఫాలో జూన్ 2, 2014కంటే ముందున్న వారికి 58, 59 జీఓ ప్రకారం 558 ఇళ్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. అందరికీ ఇళ్లు దక్కేలా సీఎం కేసీఆర్ పునరాలోచించి జూన్ 2, 2020 వరకు ఇళ్లలో ఉన్న వారందికీ ఇళ్లు ఇచ్చే విధంగా ప్రత్యేక జీఓ తీశారని తెలిపారు. ఆ జీవో ప్రకారం ఈ నెల 30వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గత పాలకులు ప్రజల ఓట్లు దండుకోని ఏనాడు నందికొండ ప్రజల బాగోగులు పట్టించుకోలేదని విమర్శించారు. గ్రామపంచాయతీ కూడ కాని సాగర్ కాలనీలను మున్సిపాలిటీగా చేసి నందికొండగా నామకరణం చేసిన ఘనత బీఆర్‌ఎస్‌దేన న్నారు. అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్(నందికొండ)ను రాబోయే రోజుల్లో ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. నందికొండ ప్రజలు కేసీఆర్‌ను దేవుడని పొగడ్తలతో ముంచేత్తుతూ ఆనందబాష్పాలు రాలుస్తుండగా తాము ఆయన ఆధ్వర్యంలో పని చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఇళ్లు సొంత చేస్తామని 40ఏళ్లుగా నేడు, రేపు అంటూ ఏలిన ప్రభుత్వాలు గడుపుతూ వచ్చాయని నేడు ఆ కల నెరవేరడం సంతోషంగా ఉందని స్థానికులు ఎమ్మెల్యేకు నాయకులకు తెలిపారు. మిగిలిన ఇళ్లను కూడా నివాసితులకు ఇవ్వాలని ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో హాలియా,పెద్దవూర మార్కెట్ కమిటీ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మంగ్తానాయక్, పార్టీ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల సత్యనారాయణ, భూషరాజుల కృష్ణ,కోఆప్షన్ మెంబర్ బషీర్, చంద్రమౌళి, జానకిరెడ్డి, గుజ్జులకొండలు, అర్జున్, చంద్రయ్య, విష్ణుమూర్తి, పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు సన్మానం

మిర్యాలగూడ : హజ్ 2023 పవిత్ర మక్కాకు వెళ్లే యాత్రికులకు మిర్యాలగూడ పట్టణంలోని మీరాలంలో ఆదివారం టీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి, మజీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ అస్లాం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. హజ్‌కు వెళ్తున్న యాత్రికులు మొహమ్మద్ బేగ్, ఇక్బాల్ హుస్సేన్, అబ్దుల్‌ఖాదర్‌లను పూలమాల, శాలువాలతో సన్మానించారు. తొలుత మస్జిద్ ఇమాం కరీముల్లా ఖురాన్ పఠనం, సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదొద్దిన్, ఏఐఎఫ్‌బీ రాష్ట్ర కమిటీ సభ్యులు హంజాఖాద్రిల నాతేకలామ్‌తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాత్రికులు సహనంతో ప్రక్రియ పూర్తి చేయాలని మస్జిద్ ఏ సరాయే మీరాలం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీ అన్నారు. మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అహ్మద్ చావుష్ యాత్ర విజయవంతం చేయాలని దువా చేశారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌డి జిల్లా అధ్యక్షుడు సమీఖాద్రి, మస్జిద్ ఇమామ్‌లు అక్బర్, హసింగ్ బోర్డు మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ షరీఫ్, టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, జర్నలిస్టులు ఖాజా నాజిమొద్దిన్, నాసరుద్దిన్, నాయకులు గయాస్, యూసుఫ్ జిలాని,అబ్దుల్ ఖాదర్,వాజిద్, జాని, నజీర్, నాహిద్, ముజీద్, ఆరిఫ్‌అలీ, మక్బూల్,రిజ్వాన్, యూనస్, ఆసిఫ్‌అలీ, కరీం, అబ్బాస్, జైద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మిర్యాలగూడ టౌన్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



నాగార్జునసాగర్ : నందికొండలోని యూత్ హాస్టల్‌లో..



గుర్రంపోడు : కొప్పోలులో..

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం ఆలగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999–2000 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పట్టణంలోని వైష్ణవి హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆనందోత్సవాలను తెలియజేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబోధన చేసిన గురువులు దామోదర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రాఘవారెడ్డి, ఘని, సుదర్శన్‌రెడ్డి, సలీమ్, నిర్మలను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పూసపాటి నరేష్, ఎస్‌కె అన్వర్, లింగయ్య, నరసింహ, భాస్కర్, కీత సునీత, రాజేశ్వరీ, జ్యోతిర్మయి, నాగేంద్రమ్మ, ఈశ్వరీ, సుజాత పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండలోని యూత్ హాస్టల్‌లో 1996–97లో పెద్దవూర సిద్దార్థలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి పాఠ్యాంశాలను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆనాటి వ్యవహర్త వడ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు శయ్య యాదవ్, రంగాచారి, జాని బాషా, లక్ష్మీనారాయణ, యాదగిరి, రాములు, జాన య్య, రమణ, వంశీవర్ధన్‌రావు, వెంకట య్య, బాలు నాయక్, మురళీ, జంగయ్య, కష్ణయ్య, దేవ్‌సింగ్, వెంకన్న, శ్రీనివాసరావు, లక్ష్మణ్, పరమేశ్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2000–21 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకుని ఆనందంలో మునిగిపోయారు. రాజకీయ నాయకులుగా, ఉద్యోగస్తులుగా, వ్యాపారులుగా, రైతులుగా రకరకాల వృత్తుల్లో స్థిరపడిన వారందరూ స్నేహితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మద్రి నాగయ్య, కొత్ర నరేందర్, బోయపల్లి సైదులు గౌడ్, రామకృష్ణచారి, కొత్ర శ్రీను, కృష్ణప్రసాద్, రాఘవాచారి, వెంకటేశ్వర్లు, హరి వెంకన్న, శ్రీధర్‌రావు, శ్రవణ్, రఘు, శ్రీదర్‌రావు, ఏడుకొండలు, లక్ష్మీ, చంద్రకళ, లలిత, జయప్రద, సరిత, రామలింగమ్మ పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో బోరు ఏర్పాటు

కొండమల్లేపల్లి : మండలంలోని కొత్తబావి గ్రామంలో వేసవి దృష్ట్యా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయాన్ని తెలుసుకున్న ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి గాను ఆదివారం సొంత ఖర్చులతో బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమావత్ రాణి రాజునాయక్, మాజి ఎంపీటీసీ పిల్లి రామస్వామి, ఉప సర్పంచ్‌లు మంగ్యానాయక్, సురేష్ ఉన్నారు.

మూడు రోజులుగా తాగు నీటి సరఫరా బంద్

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



ప్రైవేట్ వాటర్ ప్లాంట్ వద్ద బారులుదీరిన ప్రజలు

చింతపల్లి : మండలంలోని గ్రామాల్లో మూడు రోజుల నుంచి కృష్ణా తాగునీరు సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామాల్లోని ప్రజలు తాగునీటి కోసం ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల వద్ద బారులుదీరారు. మూడు రోజుల నుంచి మండలంలోని 34 గ్రామ పంచాయతీలకు తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ఆయా గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. కృష్ణా తాగునీటి సరఫరా కోదండాపురం వాటర్ ప్లాంట్ నుంచి నిలిచిపోయిందని అధికారులు చెబుతున్నారు. కాగా గ్రామాల్లో మాత్రం వేసవి కావడంతో తాగు నీరు కొరకు ప్రజలు తల్లడిల్లుతున్నారు. ఆయా గ్రామాల్లో గతంలో ఉన్న కృష్ణా జలాల తాగునీటి ట్యాంకులు సరఫరా అయ్యే నీటిని నిలిపివేయడంతో ట్యాంకులు నిరుపయోగంగా మారాయి. ఈ తరుణంలోనే మూడు రోజుల నుంచి తాగునీరు లేక ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైన అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

తాగు నీటి సరఫరా చేయాలి



గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడిందని అధికారులకు తెలియాజేశాను. కానీ ఇంత వరకూ అధికారుల ఎవరూ పట్టించుకోవడం లేదు. మూడు రోజుల నుంచి గ్రామానికి రావాల్సిన కృష్ణా జలాలు రాకపోవడంతో గ్రామంలోని ప్రజలు ప్రైవేట్ ప్లాంట్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి తాగునీటి సరఫరా చేయాలి.

– బొడ్డు శ్రీనివాస్, సర్పంచ్, కుర్రంపల్లి

నందమూరి తారక రాముడికి నివాళి



నందికొండలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నోముల



దేవరకొండ : ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



హాలియాలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



మిర్యాలగూడ టౌన్ : నివాళులర్పిస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్ సీడీ రవికుమార్

హాలియా : టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను అనుముల మండల టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా పట్టణంలో ఎన్టీఆర్ చిత్రపటానికి అనుముల మండల టీడీపీ అధ్యక్షుడు ఉడ్తూరి నర్సింహారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మంద తిరుమతయ్య, నాయకులు దాసరి సైదులు, శాగం లింగారెడ్డి, సీనియర్ నాయకులు రమణారెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రామస్వామి, రవి, నాయకులు సైదులు, రూబెన్, శ్రీను, ముజ్జా అక్కయ్యబాబు, వేముల అఖిల్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు శతజయంత్యుత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఈఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సీడీ రవికుమార్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాసుల సత్యం, జి ల్లా కార్యవర్గ సభ్యులు జడ రాములు, ప్రజా సంఘాలు, పార్టీ నాయకులు, జానిమియా , ముక్కెర అంజిబాబు, ఇస్లావత్ సైదానాయక్, మధర్, రాములు, సుదర్శన్, రామలింగయ్య, జాని, చలపతిరావు, వెంకటేశ్వరావు, రామారావు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే

నాగార్జునసాగర్ : ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శత జయంతిని పురస్కరించుకోని నందికొండలోని కమ్మసేవాసంఘంలో ఏర్పాటు చేసిన శత జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,పెద్దవూర జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బిన్ని, రాంబాబు, కృష్ణ, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తరకరామారావు శతజయంతి సందర్భంగా సాగర్ రోడ్డులోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి ఆదివారం టీడీపీ పట్టణ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నసిరుద్దీన్‌బాబా, కాశయ్య, సైదులు, నాగేందర్, నుసుమ్ నగేష్, అనంతరాములు, శంకర్‌రావు, రాంరెడ్డి, రమేష్‌నాయక్, నవీన్, శోభన్ తదితరులున్నారు.

దేవరకొండ : మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ శతజయంతిని ఆదివారం దేవరకొండలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ దేవరకొండ అసెంబ్లీ కోఆర్డినేటర్ వస్కుల కృష్ణయ్య ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీను, కోతి అమరేందర్ రెడ్డి, నీలా సుమన్, సీతారాములు, శ్రీను, కృష్ణ తదితరులున్నారు.

త్రిపురారం : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ప్రముఖ సినీ నటుడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ఎన్టీఆర్ శత జయంతి వేడుకను త్రిపురారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికరి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం త్రిపురారం మండల అధ్యక్షుడు సుబ్బు బలరాంరెడ్డి, వెంకన్న, మధు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండు వేసవిలో నిండు కుండలా..



అలుగు పోస్తున్న చెక్ డ్యాం

మాడుగులపల్లి : మండలంలోని పెద్దపాడు (కేశవాపురం) సమీపంలో వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం మండు వేసవిలోనూ నిండా నీటితో కళకళలాడుతోంది. ఎగువ నుంచి ప్రవాహం ఉండడంతో అలుగు పారుతోంది. చెక్‌డ్యాం నిండా నీరుండడంతో స్థానిక రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం సాగుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే చెక్‌డ్యాం పరివాహక ప్రాంత రైతులు దుక్కులను సిద్ధం చేసి, ఆరుద్ర కార్తెలో నార్లు పోసుకునేందుకు సంసిద్ధమవుతున్నారు. చెక్‌డ్యాం నిండా నీరుండడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు జలసవ్వడిని ఆసక్తిగా తిలకిస్తున్నారు.